# శ్రీసాయి స్కూల్లో
## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



జలదంకిలోని శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు ప్రిన్సిపాల్ బత్తిన అయ్యుల రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. - జలదంకి, మేజర్‌న్యూస్ :

5 లో

కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పకుండా

# బిల్లులు తీసుకోవాలి

సెంట్రల్ జిఎస్‌టి ఏపీ కమిషనర్ (ఆడిటింగ్ వింగ్) ఆనంద్ కుమార్



దుకాణాల్లో ప్రజలు కొంటున్న ప్రతి వస్తువుకు తప్పకుండా బిల్లులు తీసుకోవాలని సెంట్రల్ జిఎస్‌టి ఏపీ కమిషనర్ పి.ఆనంద్ కుమార్ పేర్కొన్నారు.

లోపల పేజీలో

నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం | 27 ఆగస్టు 2024 | పేజీలు 8

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు**

**కనువిందుగా ఉట్టి కొట్టే సన్నివేశాలు**

లోపలి పేజీల్లో..




శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లావ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పలు గ్రామాల్లో, మండలాల్లో, పట్టణాల్లో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులకు కృష్ణుని, గోపికల వేషధారణలో ముస్తాబు చేశారు. అలాగే చిన్ని కృష్ణుడు ఉట్టి కొట్టే సన్నివేశాలు అందరినీ అబ్బురపరిచాయి. నెల్లూరు మేజర్‌న్యూస్ :

# రాత్రి పెట్టిన బోర్డులు..

# తెల్లారేసరికి మాయం





పంచాయతీ అధికారులు ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన 'హెచ్చరిక బోర్డు'

- ఆందోళనలో ప్లాట్లు కొనుగోలు చేసిన కష్టమర్లు !
- మళ్లీ యధావిధిగా పారిజాత ఫార్మ్స్ బోర్డులు

**రాపూరు, మేజర్‌న్యూస్ :**

రాపూరు మండలంలోని సైదాదు పల్లి వెలుగోను రోడ్డు టోల్‌ఫ్లాజా సమీపంలో గల సర్వేనెంబర్ 137, 138, 145లలో ఏర్పాటు చేసిన పారిజాత ఫార్మ్స్ నుడా అప్రూవల్ లేదంటూ ఆదివారం రాత్రి నుడా అధికారుల ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తన సిబ్బందితో 'హెచ్చరిక బోర్డు' ఏర్పాటు చేయించారు. ఈ భూమిలో ఫ్లాట్లు కొనుగోలు చేయడం చట్టవిరుద్ధమని అధికారులు హెచ్చరించారు. ఈ లేఅవుట్‌లో రిజిస్ట్రేషన్లు, భవన నిర్మాణ అనుమతులు తమ అనుమతి పొందే వరకు చేయకూడదని పంచాయతీ కార్యదర్శి తెలియజేశారు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారిలో ఆందోళన మొదలైంది. అయితే సోమవారం తెల్లారేసరికే ఆ బోర్డులు మాయం అయ్యాయి. యధావిధిగా మళ్లీ 'పారిజాత ఫార్మ్స్' బోర్డులు దర్శనమిచ్చాయి. నుడా అధికారులు హెచ్చరికలు జారీ చేసినా.. పారిజాత ఫార్మ్స్ యజమానులు బేఖాతరు చేయడం వెనుక అధికార పార్టీ నేతల అండదండలున్నాయా.. లేక అధికారుల ప్రమేయం ఏమైనా ఉందా..? అనే అనుమానాలను పలువురు నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుని 'మేజర్‌న్యూస్' వివరణ కోరగా.. ఈ (సోమవారం) రోజు సెలవు రోజు కావడం వల్ల తమకు ఈ విషయం తెలియదని, మంగళవారం ఉదయం ఆ స్థలాన్ని సందర్శించి తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. ఏది ఏమైనా పారిజాత ఫార్మ్స్ ఏర్పాటు చేసిన లేఅవుట్లలో ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా.. లేక మిన్నకుండి పోతారా.. వేచి చూడాలి మరి.




# జామ తోట దగ్ధం

ఏఎస్ పేట మండలం హసనాపురం గ్రామ సమీపంలో బండి రమేష్ కు చెందిన జామ తోట ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది.



వివరాలు 05లో


అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :

# పోలీసులకు, కేసులకు, జైళ్లకు భయపడేవాళ్ళం కాదు

- మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి ఎమ్మెల్యే అవినీతిపై సీఎం విచారణ చేయాలి
- సోమిరెడ్డి అధికారంలో ఉంటే బెదిరింపులు.. ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిలింగ్.. ఇది నీ చరిత్ర
- ఎన్డీఏ కూటమిలోని మిత్రపక్షం బీజేపీ మండలస్థాయి నాయకులు నీపై చేసిన అవినీతి ఆరోపణలు నిరూపించుకోవాలి
- చంద్రమోహన్ రెడ్డి.. ఇలాంటి వాళ్ళని చాలామందిని చూశాను
- బీజేపీ దళిత నేత చేసిన ఆరోపణపై ఎమ్మెల్యే సోమిరెడ్డి సమాధానం చెప్పాలి

**నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్ :**

ప్రజలు అధికారమిచ్చింది ప్రజాసేవ చేయడానికి మాత్రమే అన్న విషయాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గుర్తుకు తెచ్చుకోవాలని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సూచించారు. అధికారం ఉంటే బెదిరింపులు, ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిలింగ్ అంశాలను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తూచ తప్పకుండా పాటిస్తున్నాడని, అదే అతని రాజకీయ జీవితమని మాజీ మంత్రి కాకాని విమర్శించారు. ఈ మేరకు ఆయన సోమవారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అత్యంత అవినీతిపరుడైన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బెదిరింపులకు, అక్రమ కేసులకు, జైళ్ళకు, పోలీసులకు భయపడే వాళ్ళం కాదని మాజీ మంత్రి కాకాన్ గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్డీఏ కుటుంబంలోని మిత్రపక్షమైన బిజెపికి చెందిన వెంకటాచలం మండల ప్రధాన కార్యదర్శి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డిపై చేసిన అవినీతి



-మిగతా 2లో

జాతీయ జెండాకు సెల్యూట్ చేయలేని వ్యక్తి ఎమ్మెల్యేపై

# విమర్శలు చేయడం సిగ్గుచేటు

**టీడీపీ నాయకులు ధ్వజం**



4 లో

కావలి పట్టణంలో 123 ఎకాల ప్రభుత్వ భూమిని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరులు ఆక్రమించి లేఅవుట్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసింది మీరు కాదా.. అని కావలి టీడీపీ నాయకులు ఆరోపించారు. - కావలి, మేజర్‌న్యూస్ :

### కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు

# తప్పకుండా బిల్లులు తీసుకోవాలి

- రాష్ట్రంలో జీఎస్టీ ఆడిటింగ్ వింగ్ బలోపేతానికి క్షేత్రస్థాయిలో చర్యలు
- అన్ని ఆడిట్ సర్కిల్‌కార్యాలయాల్లో కమిషనర్ చాంబర్లు ఏర్పాటు
- త్వరలో అనంతపురం, కర్నూలులో కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు
- పన్నుపై పన్ను లేని గుడ్ సింపిల్ ట్యాక్సే జీఎస్టీ
- ఈ ఏడాది 532 సంస్థల్లో ఆడిటింగ్ పూర్తి చేయాలన్నది తమ లక్ష్యం
- పన్ను చెల్లింపులో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించం
- దేశాభివృద్ధిలో జీఎస్టీది ప్రధాన భూమిక
- వ్యాపారులందరూ సకాలంలో పన్ను చెల్లించాలి
- సెంట్రల్ జీఎస్టీ ఏపీ కమిషనర్ (ఆడిటింగ్ వింగ్) ఆనంద్ కుమార్
- కమిషనర్ చాంబర్‌ను ప్రారంభించిన కమిషనర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** దుకాణాల్లో ప్రజలు కొంటున్న ప్రతి వస్తువుకు తప్పకుండా బిల్లులు తీసుకోవాలని సెంట్రల్ జీఎస్టి ఏ.పి. కమిషనర్ (ఆడిటింగ్ వింగ్) పి.ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని మద్రాసు బస్టాండు ఐసిఐసిఐ బ్యాంకు మిద్దెపైనున్న అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ సెంట్రల్ ట్యాక్స్ ఆడిట్ సర్కిల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన కమిషనర్ చాంబర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆనంద్ కుమార్ పాత్రికేయులతో మాట్లాడారు. తాను ఆడిటింగ్ వింగ్ కమిషనర్‌గా ఆగస్టు 12న బాధ్యతలు చేపట్టానని, క్షేత్రస్థాయిలో పర్యటించి రాష్ట్రంలో తమ ఆడిటింగ్ వింగ్ బలోపేతానికి చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో కాకినాడ, విశాఖపట్టణం, గుంటూరు, నెల్లూరు, తిరుపతిలో సెంట్రల్ జీఎస్టీ ఆడిటింగ్ వింగ్ కార్యాలయాలుండగా త్వరలో అనంతపురం, కర్నూలులో కార్యాలయాల ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. తమ పరిధిలోని అన్ని సంస్థల్లో ఆడిటింగ్ తనిఖీలు చేస్తున్నామని, ఈ ఏడాది ఇంకా 500పైగా సంస్థల్లో జీఎస్టీ ఆడిటింగ్ పూర్తి చేయాల్సి ఉందన్నారు. పన్నులు ఎగవేసినా, తప్పుడు లెక్కలతో పన్నులు తక్కువ చెల్లించినట్లు తమ ఆడిటింగ్‌లో తేలితే ఎవరిని ఉపేక్షించమని, ప్రజల నుంచి పన్నులు వసూలు చేసిన వ్యాపారులు తప్పకుండా ప్రభుత్వాలకు చెల్లించాల్సిందేనని, ఇందులో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా ఒకేవిధమైన గూడ్స్ అండ్ సర్వీసు ట్యాక్స్ (జిఎస్‌టి) విధానాన్ని 2017లో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. జీఎస్టీ విధానం రాకముందు కేవలం 70లక్షలు మాత్రమే పన్ను చెల్లింపుదారులు దేశంలో వుంటే ప్రస్తుతం ఆ సంఖ్య రెట్టింపు అనగా 1.40 కోట్లలకు చేరడం జీఎస్టీ విధానం ద్వారా సాధించిన ఫలితంగా ఆయన చెప్పారు. అలాగే జీఎస్టీ విధానం ద్వారా పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడంతో పన్ను చెల్లింపు మొత్తం తగ్గిందన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా రానున్న ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను నిలపడంలో జీఎస్టీ కీలక భూమిక పోషించనుందని చెప్పారు. జీఎస్టీ విధానం ద్వారా మరింత ఎక్కువమంది వ్యాపారులు, సంస్థలను సులభతర విధానంలో పన్నులు చెల్లించేలా, పన్నుచెల్లింపుదారుల సంఖ్యను పెంచి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా తమశాఖ పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, బ్రిడ్జిలు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు ఇతర మౌలిక సదుపాయలు, ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే సంక్షేమ పథకాల అమలులో జీఎస్టీ ద్వారా ప్రజలు చెల్లించిన మొత్తం ప్రధాన భూమిక పోషిస్తుందని ఆయన వివరించారు. ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి అత్యధిక సంఖ్యలో వేల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందన్నారు. ఈ డబ్బు అంతా కూడా జీఎస్టీ ద్వారా వసూల్కెందేనని, వ్యాపారులు, ప్రజల నుంచి వసూలు చేస్తున్న ప్రతి రూపాయిను కూడా ప్రజలకే ఖర్చుపెట్టేందుకు ప్రభుత్వాలు జీఎస్టీ పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వ్యాపారాలందరూ జీఎస్టీ విధానం ద్వారా సకాలంలో కచ్చితమైన పన్నులు చెల్లిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్ల వివిధ వస్తువులు మరియు సేవలపై జీఎస్టీ రేట్లు తగ్గాయి. అంతేకానీ అందరూ అనుకున్నట్టు జీఎస్టీ వసూళ్లు తగ్గలేదు అని ఆయన వివరించారు. కార్యక్రమంలో నెల్లూరు ఆడిట్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ ఉషాకిరణ్, నెల్లూరు ఆడిట్ సర్కిల్ సూపరింటెండెంట్లు మల్లెల శ్రీనివాసరావు, ఎన్.జైనేంద్ర కుమార్, ఎన్.మార్కెండేయ, తదితర సూపరింటెండెంట్లు, ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

## పోలీసులకు, కేసులకు, జైళ్లకు భయపడే వాళ్ళం కాదు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు నిరాధారమైనవని నిరూపించవలసిన అవసరం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఉందని మాజీ ఎమ్మెల్యే కాకాని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఏమాత్రమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే అదుపు లేకుండా పోతున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి అవినీతి కార్యక్రమాలపైన సీబీ సీఐడీ విచారణ జరిపించాలని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే సోమిరెడ్డి అవినీతిపై విచారణ చేస్తే రాష్ట్రంలో నెంబర్ వన్ అవినీతిపరుడుగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి రికార్డులో నిలుస్తారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి నీలాంటి వాళ్లను చాలా మంది చూశామని, నువ్వు బెదిరించే బెదిరింపులకు, హెచ్చరికలకు, అక్రమ కేసుల బనాయింపులకు ఇక్కడ ఎవరు భయపడేవారు లేరన్న విషయాన్ని ఇప్పటికైనా తెలుసుకోవాలని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సూచించారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని నీతి నిజాయితీతో ప్రజాసేవ చేయాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి హితవు పలికారు.

## టీడీపీ నేత లోకేష్ నాయుడుపై దాడి

### దారికాచి కళ్ళలో కారంచల్లి దాడి చేసిన తోటకూర సురేష్, మరికొందరు..




**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం తిమ్మసముద్రం గ్రామ టీడీపీ నేత దివి లోకేష్ నాయుడు ఆదివారం రాత్రి కేశవరం గ్రామానికి వెళ్లి బైక్‌పై తిరిగి వస్తున్న సమయంలో తోటకూర సురేష్ మరికొందరితో కలిసి మార్గమధ్యంలో లోకేష్‌ని హతమార్చాలని ఉద్దేశంతో మారణాయుధాలతో దారికాచి లోకేష్ కళ్ళల్లో కారంచల్లి దాడి చేశారు. లోకేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. వీరిద్దరి మధ్య ఇళ్ల స్థలాల వివాదం కోర్టులో నడుస్తుంది. ఈ విషయంపై కక్ష పెంచుకుని, ఎలాగైనా లోకేష్‌ని హతమార్చాలనే ఉద్దేశంతోనే దాడి చేశారని లోకేష్ తెలిపారు.

## 28న విజయవాడలో జరిగే భూ బాధితుల రాష్ట్ర సదస్సుకు తరలిరండి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 28వ తేదీ విజయవాడలో జరిగే భూ బాధితుల రాష్ట్ర సదస్సును బాధితులు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య పిలుపునిచ్చారు. సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో భూ బాధితుల సదస్సు వాల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వం హయాంలో అధికారం అడ్డుపెట్టుకొని అనేక మంది ఎమ్మెల్యేలు, మంత్రులు, కార్పొరేటర్లు వివిధ స్థాయిలో ఉన్న వైసిపి నాయకులు పేదవాడు యొక్క భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారన్నారు. అదేవిధంగా చిత్తూరు అయితే వేల ఎకరాలు కాజేశారు ఎక్కడ బయటపడుతుందని దానికి సంబంధించిన ఫైళ్లను తగలబెట్టేశారన్నారు. అదేవిధంగా అగ్రిగోల్డ్ సంబంధించిన భూములు కూడా కాజేసి ఆ ఫైళ్లను కూడా తగలబెట్టారని, ఇలా అనేక భూ అక్రమాలు చేశారని, వీటన్నింటిపై ఎవరైతే భూ బాధితులు ఉన్నారని, వారు ఈనెల 28వ తేదీ విజయవాడలోని దాసరిభవన్‌కు చేరుకొని తమ




సమస్యలు తెలియజేయాలని కోరారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఈ భూ బాధితులకు వాళ్ల భూములు ఇప్పించి తగు న్యాయం చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శానవాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నంది పోగు రమణయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### పాల్గొన్న నేతలు ఏసీ సుబ్బారెడ్డి, దుగ్గిశెట్టి, గునుకుల



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని బాలాజీనగర్‌లోని వినాయక ఆలయం వద్ద జనసేన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. అయిదు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకల్లో తొలిరోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పంచామృతాభిషేకాలు, భజనలు, కీర్తనలు, కోలాటాలు, పల్లకీసేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఆనం వివేకానందరెడ్డి తనయుడు ఏసీ సుబ్బారెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కృష్ణుడు, రాధా గోపికల ప్రత్యేక వేషధారణలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం నవరస కూచిపూడి నాట్య కళాక్షేత్రం చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి అహూతులను అలరించింది. వారికి ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకల్లో దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివకేశవుల దేవస్థానంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా సోమవారం క్రాంతినగర్, కొండా బాలరామిరెడ్డి వీధిలో వెలసిన శివకేశవుల దేవస్థానంలో 38వ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆబాల గోపాలం శ్రీకృష్ణ రాధా గోపికల వేషధారణాలతో ఉట్టి మహోత్సవం అత్యంత వైభవంగా కమిటీ మెంబర్లు నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ భానుశ్రీ విచ్చేసి 37వ డివిజన్ పరిధిలో గత 38 సంవత్సరాలుగా దర్శిగుంట పెంచలయ్య ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మష్టమి వేడుకలు నిర్వహిస్తున్నారని, కార్యక్రమానికి స్థానికులు కొండా బాలరామిరెడ్డి, జలకం మనోహర్ బాబు, గ్రంధి చల్లారావు, మోడెం మల్లిఖార్జునరావు, బట్టేపాటి హరి ప్రసాద్ రెడ్డి, రాటకొండ రమణయ్య నాయుడు.. ఇతరులు సహాయంగా ఉంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ దర్శిగుంట పెంచలయ్య, కమిటీ మెంబర్లు రాచపూడి మధు, గోవింద్,



మునిరాజా, లోకానాథం, మల్లి ఖార్జున, విజయ్, సాయి, సూర్యప్రకాష్ ఇతరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో గిరిజనులకు త్రాగునీటికి కూడా గతి లేదు..

## ▶ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని అంకుపల్లిలో జరిగిన బాల్ బాట్మిటన్ ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థాయి టోర్నమెంట్ విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి చదువుతో పాటు క్రీడలు మీద కూడా దృష్టి సారించాలన్నారు. అనంతరం అంకుపల్లి గిరిజన కాలనీలో 12 మంది విద్యార్థులు ఉన్నా పాఠశాల భవనం లేకపోవడంతో అక్కడే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సొంత నిధులతో అద్దె భవనం తీసిచ్చారు. టీచర్ల సర్దుబాటులో అక్కడికి ఒక్క టీచర్‌ను నియమించారు. అనంతరం కాళ్ళకు చెప్పలేని 12 మంది గిరిజన పిల్లలకు చెప్పులు కొనేందుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తన సొంత నగదును పిల్లలకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడి బయట పిల్లలు నూటికి తొబ్బై శాతం మంది గిరిజన బిడ్డలు ఉంటున్నారన్నారు. గిరిజన బిడ్డలు చదువుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. 12 ఏళ్లకు పెళ్లిళ్లు చేసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. ఇక నుంచి సర్వేపల్లి నియోజకవర్గంలో గిరిజనుల కుటుంబాల పై ప్రత్యేక దృష్టి సరిస్తామన్నారు. ఎవరైతే పిల్లలను బడికి పంపరో వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు నిలుపుదల చేస్తామన్నారు. గత ఎన్నికల సమయంలో ఓ గిరిజన తల్లి ముగ్గురు బిడ్డల్ని ఎర్రటి ఎండలో కళ్లకు చెప్పులు కూడా లేకుండా ఎండలో ఉంటే చలించిపోయి ఆ బిడలకు చెప్పులు కొనుగోలు కోసం నగదు ఇస్తే దాన్ని కూడా అప్పటి మంత్రి కాకాణి రాజకీయం చేసారని ఎద్దవా చేశారు.

# 28న ఎమ్మార్పీఎస్ కార్యాలయానికి భూమిపూజ

## సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య మాదిగ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 9 డివిజన్ స్థానిక కుసుమ హరిజన వాడలో ఈనెల 28వ తేదీ ఎంఆర్పిఎస్ కార్యాలయానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య మాదిగ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతర సంఘ అవసరాల కోసం ఈ కార్యాలయానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యాలయానికి సంబంధించి తుమ్మూరు నారాయణమ్మ తన స్థలాన్ని కేటాయించటం ఎంతో అభినందనీయమన్నారు. తుమ్మురు నారాయణమ్మ ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ మహిళా నేత నారాయణమ్మ మాట్లాడుతూ.. 28వ తేదీ నిర్వహించే భూమి పూజ కార్యక్రమానికి జిల్లాలోని మాదిగలు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలిగిరి చిన్నయ్య పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కానరాని లోకానికి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని చిట్టేని మిట్టకు చెందిన ఎ.రమణయ్య (41) ఆదివారం రాత్రి దేవతా మహాల్ దగ్గర మద్యం సేవించి అపస్మారక స్థితిలోకి జారుకున్నాడు. అక్కడ ఉండిపోయాడు సోమవారం ఉదయం దుకాణదారులు వచ్చి ఎంత లేపిన అతను కదలకపోవడంతో అతను మరణించి ఉండడాన్ని గమనించి వాళ్ళ బంధువులకు విషయం తెల్పడంతో వాళ్ళు వచ్చి డాక్టర్ వద్దకి తీసుకు వెళ్ళగా మరణించాడని తెలుపడంతో చిట్టని మిట్టలో విషాధ చాయలు నెలకొన్నాయి. మృతుడికి బార్య ముగ్గరు పిల్లలు వున్నారు.





## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పొన్నపూడి గ్రామంలో ఉన్న కృష్ణుడు ఆలయం వద్ద స్వామివారిని ప్రత్యేక అలంకరణలో ఉంచి పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులు గీతాలు ఆలపిస్తూ భజన నిర్వహించారు. ఈ సందర్భంగా వృట్టి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకల్లో భాగంగా వివిధ గ్రామాల్లో హిందూ సోదరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారి పిల్లలను కృష్ణుని వేషధారణలో ఉంచి వెన్న ముద్దలను తినిపించారు.

## బ్రెయిన్ ట్యూమర్ విద్యార్థినికి స్వచ్ఛంద సంస్థ బాసట



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం సోమశిల గ్రామానికి చెందిన శ్రీవిద్య అనే 8వ తరగతి విద్యార్థిని వైద్య చికిత్సకై ఆగ్నేష్ మల్టీ పర్పస్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ బాసటగా నిలిచింది. సోమశిలలోని జిల్లా ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని శ్రీవిద్య బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతోంది. నిరుపేదలైన తల్లిదండ్రులు దాతల సహాయం కోసం అర్థించారు. సొసైటీ సంస్థ అధ్యక్షుడు కానగల వెంకటరమణయ్య నెల్లూరులోని ప్రముఖ వైద్యశాలలో విద్యార్థినిని చేర్పించి చికిత్సను అందించేలా తోడ్పాటునిచ్చారు. తమ బిడ్డ వైద్యానికి సహకారం అందించిన సంస్థకు తల్లిదండ్రులు రాచూరి వెంకటయ్య, కృష్ణమ్మలు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదాని కృష్ణపట్నం పోర్టు అడ్మిన్ భవనంలో సోమవారం సాయంత్రం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా పోర్టు పరిపాలన భవనంలో అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జీజె రావు కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోర్టు పరిపాలన భవనంలోని ఉద్యోగులందరూ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. పోర్టు కార్మికుల ఉద్యోగులందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలంటూ సీఈఓ కోరారు. కృష్ణాష్టమి ప్రత్యేక పూజలు అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, ఫైనాన్సర్ గుడివాడ శ్రీకాంత్, మృత్యుంజయ రామ్ రమేష్ బాబు, వెంకటేష్ భాస్కరన్, పుచ్చలపల్లి శ్రీనివాసులు, రాజేష్ యాదవ్, పోర్ట్‌లోని వివిధ విభాగాలు హెచ్ఓడిలు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్పేట మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఏ ఎస్ పేటలోని కృష్ణ మందిరంలో కృష్ణాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి ప్రసాద్ శ్రీ రుక్మిణి కృష్ణుల కళ్యాణ మహెూత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

- జనసేన నేత నూనె మల్లికార్జున్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు
- పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఆమని గార్డెన్స్‌లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నేత నూనె మల్లికార్జున్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక ఆమని గార్డెన్స్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్మ బోధించిన సారాంశం ప్రతి ఒక్కరూ పాటించినప్పుడే సమాజం సుభిష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. హిందూ సనాతన ధర్మాన్ని పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు, శ్రేయోభిలాషులకు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో జనసేన పార్టీ నేత గునుకుల కిషోర్, మాజీ కార్పొరేటర్ విటపు లలితా రామ్, లాయర్ శ్రీరామ్, నాగిశెట్టి మురళీకృష్ణ, పవన్, రమణ, రవికుమార్, జమీర్, కృష్ణారెడ్డి, మార్కెట్ సురేష్, హరి రెడ్డి, గుర్రం కిషోర్, కాకు మురళి, నాగరత్నమ్మ, భవాని నాయుడు, కవిత, జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ థెరిసా జయంతి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో సోమవారంమదర్ థెరిస్సా 114వ జయంతి వేడుకలను కావలి డివిజన్ పీఎంపీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు విశ్రాంత వసతి గృహ సంక్షేమ అధికారి షేక్ బాషా ఆధ్వర్యంలో బాపూజీ నగర్‌లో ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల గృహం నందు, ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహ సముదాయం నందు చిన్నారులు మధ్యలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం బాషా మాట్లాడుతూ.. 1910వ సంవత్సరంలో విశ్వమాత మదర్ థెరిస్సాఅల్బేనియా దేశంలో జన్మించి ఆర్‌సీఎం సన్యాసిగా భారతదేశానికి చూడడానికి వచ్చి ఇక్కడ పరిస్థితులను తెలుసుకొని భారతదేశ పౌరసత్వాన్ని తీసుకొని 1950 సంవత్సరంలో మిషనరీస్ ఆఫ్ చారిటీని భారత దేశంలో కలకత్తా నందు స్థాపించి భారతదేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా వ్యాపించేలా మార్గదర్శకత్వం వహించి నిరుపేదలకు, వ్యాధిగ్రస్తులకు, అనాథలకు, కుష్టి, క్షయ, వ్యాధిగ్రస్తులకు మరణం చేరువయ్యేవారికి ఆమె చిరునవ్వు కళ్ళల్లో కరుణ, నిష్కలంక మైన మనసుతో పరిచర్యలు సేవాభావంతో అంకితభావంతో వారికి సర్వీస్ చేశారు. మదర్ థెరిస్సా చేసిన విశిష్ట సేవలకు 1962లో పద్మశ్రీ 1972లో నెహ్రూ అవార్డు 1979లో నోబుల్ బహుమతి 1980లో భారతరత్న అవార్డులు ఆమెకు లభించినాయి. మరణించే నాటికి 123 దేశాల్లో 610 సంఘాలు కలిగి హెచ్ఐవి, కుష్టి, క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలు, ఆహార కేంద్రాలను, అనాథ శరణాలయం, పాఠశాలను స్థాపించి పేద, బడుగు, బలహీన, వర్గాలకు వారికి అనేక రకములైన వ్యాధిగ్రస్తులకు ఎనలేని సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి దత్తమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రసాదరావు, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు అజిత్ బాబు, వసతి గృహ సంక్షేమ అధికారులు విజయలక్ష్మి, నాగేశ్వరి, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం కళాశాలలో సోమవారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను ప్రిన్సిపల్ బత్తిన అయ్యలరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యతోపాటు మానసిక ఉల్లాసాన్ని ఒత్తిడి లేని అనుకరణతో కూడిన విద్యను అందించేందుకు ప్రిన్సిపల్ అయ్యల రెడ్డి నిరంతరం వారు చేయుచున్న కృషి, వారిమీద శ్రద్ధ చూపుతూ, మనసులో హత్తుకునే అంశాలు చిన్నవయసునుండే పిల్లల్లో చూడాలిఅ అదృష్టంఒక్క శ్రీ సాయి కళాశాల ప్రాంగణంలోనే విద్యార్థిని విద్యార్థులకు ఉంటుంది. ఉపాధ్యాయులకు శిక్షణ, మోటివేషన్చేస్తూ విద్యార్థులకు ఉపయోగపడేలా ప్రాక్టికల్‌గా కార్యక్రమాలు నిర్వహిస్తూ, చుక్కానిలా ముందుచూపుతో విద్యను అందించడంలో కరస్పాండెంట్‌కు సాటిలేదు అనుటలో సందేహం లేదు. చక్కని శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులను చూచి వారి తల్లిదండ్రులు పొందిన ఆనందానికి అవధులు లేవు అనేదానికి ఈ కళాశాలలోనే నిర్వహించిన కార్యక్రమాలే నిదర్శనమని తెలిపారు. పిల్లల మనసును ప్రశాంతంగా సామాజిక వికాసానికి, అలసట లేని విద్యకు ఉపయోగపడుతుందని తెలిపారు. చిన్నపిల్లలను, విద్యార్థులకు అధ్యాపకులే చక్కటి శ్రీకృష్ణ రూపం అలంకరణ చేసి వారినిసంతోష పరిచారు. సిబ్బందికి కరస్పాండెంట్ అయ్యలరెడ్డి అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# జామ తోట దగ్ధం

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం హసనాపురం గ్రామ సమీపంలో బండి రమేష్‌కు చెందిన జామ తోట ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది జామ తోటలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల సుమారు 8 ఎకరాలలో సాగు చేసి ఉన్న జామ తోట పూర్తిగా కాలిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని బాధిత రైతు బండి రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. అలాగే తోటకి చుట్టువైపులా ఉన్న సుమారు 100 టేకుచెట్ల కాలిపోయినట్లు తెలిపారు ఈ మేరకు ఆత్మకూరు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పి వేశారు. వివరాలను రైతు నుండి నమోదు చేశారు ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు గండిపాలెం ఉదయగిరి అప్పసముద్రం కృష్ణారెడ్డిపల్లి జి చెర్లోపల్లి అయ్యావారిపల్లి గుడి నర్వ ఆర్ల పడియ కు ద్రపల్లి గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆలయాలు భక్తులు కిటకిటలాడాయి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కాయ కర్పూరం అందజేసి ముక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పలువురు తమ చిన్నారులను గోపి శ్రీకృష్ణ వేషధారణ వేయించారు.

## బీసీ ఐక్యత భవన్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో బీసీ ఐక్యత భవన్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సాజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ నాయకులు మాట్లాడుతూ.. నోబుల్ శాంతి గ్రహీత భారతరత్న మదరథెరిస్సా 114వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాల నందు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇతర దేశాల్లో జన్మించి భారతదేశంలో ఎన్నో సేవలు అందించిన మదరథెర్రిస్సాను అందరూ ఆదర్శంగా తీసుకొని పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని దేశ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని వారు కోరారు. ప్రపంచ స్థాయిలో నోబుల్ శాంతి బహుమతి భారతరత్నతో కేంద్ర ప్రభుత్వం సత్కరించిందని తెలిపారు. ఆమె చేసిన సేవలు మరువలేనిదని స్వచ్ఛంద సంస్థలు ఆమె ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. కుష్టి వ్యాధిగ్రస్తులను, అనాథలను అక్కున చేర్చుకొని వారికి ఎన్నో సేవలు అందించారని, ఆమె చేసిన సేవలను ప్రపంచస్థాయిలో అందరూ గుర్తించి ఆమెకు మంచి గౌరవ ప్రతిష్టలు ఇచ్చారని ఆమెజీవితాంతం వ్యాధిగ్రస్తులకు అనాథలకు పేదలకు సేవచేయటమే ధ్యేయంగా పని చేశారన్నారు. కార్యక్రమంలో బీసీ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ గౌరవాధ్యక్షులు ఉరిటి గోవింద్ ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాద్, ప్రముఖ న్యాయవాది సాయి ప్రసాద్, సామాజిక కార్యకర్త మాలకొండరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వరికుంటపాడు, గువ్వడి గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కాయ కర్పూరం అందజేసి ముక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు గోపిక, శ్రీకృష్ణ వేషధారణలో చిన్నారులను అలంకరించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం కృష్ణుడు విగ్రహాని అలంకరించి పూర్వవీధులలో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.

## శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో శ్రీకృష్ణునికి తిరుమంజనం

**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం నందు మంగళవారం శ్రీకృష్ణ జయంతి సందర్భంగా సాయంత్రం గం 4.00లకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి, శ్రీ కృష్ణుల వారికి తిరుమంజనం సాయంత్రం గం 5.30లకు శ్రీ కృష్ణ అవతార ఘట్ట పురాణ పఠనం, సేవాకాలం, శాత్తు మురై, తీర్థ ప్రసాద వినియోగము రాత్రి గం 7.00లకు గోపురోత్సవం తూర్పు రాజ గోపురములో ఊ0జల్ సేవ జరుగును. కావున భక్తులందరూ విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్వ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, చైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు.

# కోలాహలంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



పూజల్లో పాల్గన్న డాక్టర్ ఆదిశేషయ్యను సన్మానించిన కమిటీ సభ్యులు



వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ చిల్లూరు తదితరులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** శ్రీకృష్ణాష్టమి పర్వ దినం సందర్భంగా సోమవారం అందరూ పండు గను భక్తిశ్రద్ధలతో నిర్వహించగా స్థానిక యాదవ వీధిలోని శ్రీ కృష్ణమందిరంలో శ్రీ వేణు గోపాల స్వామి కళ్యాణోత్సవాన్ని అత్యంత కోలా హలంగా నిర్వహించగా ఉభయకర్తలుగా పచ్చిపాల మోహన్ దంపతులు వ్యవహరించారు. ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆదిశేషయ్యలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ ఆదిశేషయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పొడమేకల పెంచలయ్య యాదవ్, ప్రముఖులు తోడేటి సుబ్బయ్య, కప్పల పెంచలయ్య, తోడేటి వెంకటయ్య, తోడేటి పెంచలయ్య, ఈదల ముసలయ్య, గోగుల రోశయ్య, చిల్లూరు శ్రీను, ఖాజావలి, బబ్బల మల్లెంకొండయ్య, చల్లా ప్రసాద్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆలయకమిటీ, ఉత్సవకమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గన్నారు.

# హనుమాన్‌రెడ్డికి నివాళులర్పించిన మంత్రి 'ఆనం'

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మాజీ సర్పంచ్ గుండాల హనుమాన్‌రెడ్డి చిత్రపటానికి రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఘననివాళులర్పించారు. సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ హనుమాన్‌రెడ్డి శనివారం మృతిచెందగా ఆదివారం అంత్యక్రియిలు జరిగాయి. స్తానిక చల్లావీధిలోని హనుమాన్‌రెడ్డి ఇంటికి ఆదివారం విచ్చేసిన మంత్రి రామనారాయణరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. హనుమాన్‌రెడ్డి కుమారుడు, నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ ఎం.డి డాక్టర్ జి.అనిల్‌కృష్ణారెడ్డిని మంత్రి రామనారాయణరెడ్డి పరామర్శించారు. హనుమాన్‌రెడ్డి నిష్కళంక రాజకీయనాయకుడని, ఆయన మృతి బాధాకరమంటూ రామనారాయణరెడ్డి ఘననివాళులర్పించారు. డాక్టర్ అనిల్ కృష్ణారెడ్డితోపాటు ఇతర కుటుంబసభ్యులను మంత్రి పరామర్శించి ఓదార్చి వారికి సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీ సాంబ శివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండల టిడిపి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా



తెలుగుయువత నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, షేక్ గౌస్‌బాషా, తెలుగుదేశం నాయకులుసూరా శ్రీధర్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, ఖాదర్‌బాషా, పలువురు నాయకులు, గుండాల బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హియరింగ్ హ్యాండి క్యాప్డ్ నెల్లూరు శాఖ ప్రారంభం



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** ఐఆర్‌సిఎస్ బ్లడ్ బ్యాంకు నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండి క్యాప్డ్ (రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ బధిర ఉద్యోగుల సంఘం) నెల్లూరు జిల్లా శాఖా అసోసియేషన్‌ను సోమవారం నెల్లూరులో ప్రారంభించారు. అసోసియేషన్ ఏర్పడి నేటికీ 8 సంవర్సరాలు పూర్తి అయిన సందర్భగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు వి.కుమార్ అధ్వర్యములో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కుమార్ మాట్లాడుతూ.. బధిరులకు సంబంధించిన ఉద్యోగ పరమైన సమస్యలను జిల్లా, రాష్ట్ర ఏపీ ఏన్జీ జీ ఓఎస్ అసోసియేషన్ అధ్యక్ష ప్రదాన కార్యదర్శులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించుకొంటున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర సహాధ్యక్షులు వి.వేంకటా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ. కన్న, సంయుక్త కార్యదర్శి గోపీచంద్, బధిరుల ఉద్యోగుల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సీహెచ్ మస్తానయ్య, టీవీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐను సన్మానించిన తెలుగుదేశం నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ షేక్ జిలానీని సోమవారం తెలుగుదేశం నాయకులు కలిసి అభినందించి శాలువా, పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఆత్మ కూరు ఎస్ఐ ముత్యాలరావు ఇటీవల బదిలీకావడం, ఆత్మకూరు ఎస్ఐగా షేక్ జిలానీని ఉన్నతాధికారులు నియమించడం, శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించడం తెల్సిందే. ఆయనను ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, టిడిపి ఎస్సీసెల్ నాయకుడు రాచూరు రమణయ్య తదితరులు కలిశారు. ఎస్ఐను సన్మానించి అభినందనలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, నేరాల అదుపు తదితర అంశాల గురించి వారు చర్చించి తమవంతుగా సంపూర్ణ సహకారమందిస్తామని వారు ఎస్ఐకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## సౌత్ మోపురులో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూరు గ్రామంలో మానవాళిని సంరక్షించడానికి శ్రీ మహావిష్ణువు ఎనిమిదవ అవతారంగా.. దేవకి వసుదేవుల ఎనిమిదవ సంతానంగా.. కంసుని చెరసాలలో జన్మించిన.. యశోద తమ్ముడు.. వెన్నదొంగ.. గోపికల మనసు దోచుకున్న గోపాలుడు.. గోవర్ధన గిరిధరుడు.. గీతా ప్రబోధకుడు.. ధర్మ రక్షకుడు.. శ్రీకృష్ణ భగవానుడు భక్తుల కోలాహలం మధ్య భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామివారికి అభిషేకం, పల్లకి సేవ పుష్పాలంకారాల మధ్య వైభవంగా నిర్వహించారు. భక్తులందరూ స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. కార్యక్రమంలో మన్నవరం రామలింగయ్య, జమ్మల కార్తీక్, మన్నవరం రాధాకృష్ణ, కయ్యల హరికృష్ణ, కండే అశోక్, తులసి శివ, భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆక్వా సాగుకు చికెన్ వ్యర్థాల వినియోగం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగర్ మండలం పాతదేవరాయపల్లి, రేవూరు, గౌరవరం గ్రామాల్లోని ఆక్వా సాగుకు విచ్చలవిడిగా చికెన్ వ్యర్థాలను వినియోగిస్తున్నారు. సోమవారం బద్వేల్ నుండి చికెన్ వ్యర్థాలతో ఓ వాహనం పాతదేవరాయపల్లి వద్దకు వద్ద బ్రేక్ డౌన్ అయ్యి ఆగిపోయింది. దుర్వాసన వస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు ఆవాహనం వ్యర్థాలను సరఫరా చేస్తుంది అన్న విషయాన్ని గ్రహించారు. గ్రామ సమీపాన చేపల, రొయ్యల గుంటలు ఉన్నాయి. రాత్రి వేళల్లో గతంలో పలుమార్లు వ్యర్థాలతో కూడిన వాహనాలు మండలానికి వచ్చి వెళుతున్నాయని, నేడు పట్టపగలే ఇదంతా ఏంటని సర్వత్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలు దాటి వస్తున్న నిషేధిత వ్యర్థాల రవాణా, వినియోగంపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ



**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలలో భాగంగా సోమవారం స్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు జిల్లా క్రీడా ప్రాధికారి సమస్త ఆధ్వర్యంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఆర్కే యతిరాజ్, సెట్నల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వై.వెంకటయ్య, క్రీడాకారుడు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లా క్రీడా ప్రాధికారి సంస్థ శిక్షకులు సిబ్బందిచే క్విట్ ఇండియా ప్రతిజ్ఞ చేయించారు సుమారు 250 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం ఉదయం ఏడు గంటల నుండి 18 సంవత్సరాల పైనుండి 40 సంవత్సరాల వయసు ఉన్నవారికి 100 మీటర్ల పరుగు, రిస్కు వాక్, చెస్సు బ్యాడ్మింటన్ వాలీబాల్ (పురుషులు) త్రోబాల్ (మహిళలు). 40 నుండి 60 ఏళ్లు పైబడిన వారికి 50 మీటర్ల పరుగు, పందెం 300 మీటర్ల వాక్, క్యారమ్స్, చెస్ ,బాడ్మింటన్ పోటీ నిర్వహిస్తారని .60 సంవత్సరాలు దాటిన వారికి 50 మీటర్ల వాక్, యోగ పోటీలు ఉంటాయని వారు తెలిపారు.

# ఆత్మకూరులో భరించలేని భానుడి భగభగలు



ఎండవేడిమికి ఆటోల్లో చిన్నారుల అవస్థలు

- వర్షపుహెచ్చరికలు
- పెరుగుతున్న గ్రీష్మతాప భగభగులు
- వడదెబ్బ ఆందోళనలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, ఈ ప్రాంతంలో వేసవి ఆరంభం నాటినుండే ఎండలు కూడా తీవ్రంగా ఉన్నాయి. రోహిణీ కార్తె కొనసాగుతూ ఆగస్టునెల చివరకు వచ్చినా ఎండలు అధికంగా ఉంటూ భానుడి భగభగలకు జనాలు తీవ్రంగా ఇబ్బందిపడుతూ ఆందోళనకు గురవుతున్నారు. మార్చి, ఏప్రిల్‌నుండి ఎండలు ఆరంభమయినా మే నెల ప్రారంభం నుండి మరింతగా తీవ్రమయ్యాయి. ఆగస్టులో కూడా మేనెలను తలపించేవిధంగా ఎండలు కాస్తున్నాయి. ఉదయం 9గంటలనుండే వడగాడ్పులు ఆరంభమవుతూ మధ్యాహ్నానికి మరింత తీవ్రమవుతు న్నాయి. ఇటీవల రెండు రోజులపాటి 35నుండి 37డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ప్రతిరోజూ 32నుండి 35డిగ్రీల ఉష్ణోగ్రత కాగా వడగాడ్పులు తీవ్రంగా ఉంటున్నాయి. ఉదయం 10గంటలలోగానే అందరూ ఇళ్ళకు చేరాల్సి ఉంది. అయినా ఇళ్ళలో కూడా సెగలుపొగలుగా ఉంటోంది. కాగా అవసరమైన వారు ఎండల్లో గొడుగులు, చిన్నారుల తలకు ప్రత్యేక దుస్తులు ఏర్పాటు చేసుకుంటూ వెళుతుండగా అనేకమంది మండువేసవి రోజుల్లోలాగా వడదెబ్బకు గురవుతామోనన్న ఆందోళనలో ఉన్నారు.

### ఆగస్టు దాటుతున్నా తగ్గని ఎండలు

గత నెలరోజులుగా వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరికలు చేస్తూనే ఉన్నా ఆగస్టునెల చివరకు వచ్చినా ఆత్మకూరులో తీవ్రంగా ఎండలు ఉంటూ అందరూ సూర్యుడు తన ప్రతాపాన్ని మరింతగా చూపుతున్నారని చెబుతున్నారు. జనాలు వేడిగాలులు, ఉక్కపోతలు, శరీరం మరింతగా అలసిపోవడం, అనారోగ్యంకు గురవడం తదితరాలతో ప్రజలు మరింతగా ఇబ్బందిపడే పరిస్థితి ఏర్పడిందని భావిస్తున్నారు. ఎండలతీవ్రతలో అగ్నిప్రమాదాలు కూడా జరిగే అవకాశాలు మెండుగానే ఉంటాయని భావిస్తున్నారు. జనాలతోపాటు పశుపక్ష్యాదులు కూడా గ్రీష్మతాపానికి మరింతగా ఇబ్బందిపడేపరిస్థితి ఏర్పడనుందంటున్నారు.

### ఎండలతీవ్రత, వడదెబ్బల పట్ల అత్యంత జాగ్రత్తలు అవసరం

ఎండల తీవ్రత, వడగాడ్పులు, వడదెబ్బల దృష్ట్యా ప్రజలు మరింతగా జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శరీరంకు చెమటపట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకుపుట్టడం, మగతనిద్రలేక, కలవరింతలు, ఫిట్స్, పాక్షిక అస్మారకస్థితి తదితర వడదెబ్బ లక్షణాలుంటాయని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి వారు ప్రత్యేక కరపత్రాలద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ తీవ్ర ఎండల సమయంలో ఎక్కువగా బయట ఎండల్లో తిరగరాదని, రోడ్లవెంట విక్రయించే చల్లని రంగు పానీయాలు త్రాగరాదని, రోడ్లమీద విక్రయించే కలుషిత ఆహారం తినరాదని, మాంసాహారం తగ్గించాలని, తాజా కూరగాయలను ఆహారంగా తీసుకోవాలని, మద్యం సేవించరాదని కూడా సూచిస్తున్నారు. అధికంగా నీరు, పండ్లు, కొబ్బరినీళ్ళు, మజ్జిగ, ద్రవపదార్థాలు తీసుకోవాలని, లేతరంగుల్లో ఉండే తేలికైన పలుచటి కాటన్ దుస్తులు ధరించాలని, రోజుకు కనీసం 15గ్లాసులు నీరు త్రాగాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఆహారం తక్కువమోతాదులో ఎక్కువసార్లుగా తీసుకోవాలని, ఎండవేళ ఇంటిపట్టునే ఉండాలని, బయటకు వెళ్ళాల్సి వస్తే గొడుగులు, టోపీలు వినియోగించాలని, ఇళ్ళ కిటికీలను తెరిచి ఉంచాలని కూడా సూచిస్తున్నారు.



పసికందును ఎండలో తీసుకెళుతున్న మహిళ



ఎండవేడిమికి ఇబ్బందిపడుతున్న వృద్ధుడు

### వడదెబ్బకు ప్రథమచికిత్స

వడదెబ్బకుగురైన వ్యక్తిని త్వరగా నీడుండే ప్రదేశానికి తరలించాలని, చల్లనినీటిలో ముంచిన గుడ్డతో శరీరం అంతా తుడవాలని, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేంతవరకు అలాగే చేయాలని, ఫ్యానుగాలి, చల్లనిగాలి తగిలేలా చూడాలని, ఉప్పుకలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిగిన గ్లూకోజ్ ద్రావణం లేదా ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలని సూచిస్తున్నారు. పిల్లలు, గర్భిణీలు, వయోవృద్ధులు ఎండల్లో మరింత జాగ్రత్తలు పాటించాలని, వడదెబ్బకుగురైన రోగికి నీరుతాగించరాదని, వీలయినంత త్వరగా సమీపంలోని హాస్పిటల్‌కు తరలించాలని కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఏదేమైనా ఎండల తీవ్రత దృష్ట్యా అందరూ అత్యంత జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## శ్రీకృష్ణుని వేషధారణలతో అలరించిన చిన్నారులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా అందరూ భక్తిశ్రద్ధలతో పండుగ జరుకోవడంతోపాటు పలువురు చిన్నారులకు శ్రీకృష్ణుని వేషధారణ గావించగా అందరినీ ఆకట్టుకున్నారు. స్థానిక సుందర్‌నగర్ ప్రాంతంలో వై.రాజేష్‌ఖన్నన్- జయసింధుల కుమారుడైన చిన్నారి హష్విక్‌కు శ్రీకృష్ణుని వేషధారణ గావించగా ఆ చిన్నారి చూడముచ్చట గొలపడంతోపాటు బుడిబుడి అడుగులు వేయగా అందరూ సంబరపడుతూ అచ్చం చిన్నికృష్ణుడిని తలపించేలా ఉన్నాడని వ్యాఖ్యానించారు. ఆ చిన్నారి వేషధారణ పట్ల తల్లిదండ్రులు రాజేష్-జయసింధు, తాతయ్య, అమ్మమ్మలు సోమా వెంకటసుబ్బయ్య-రాధ, పసుపులేటి రమేష్‌మోహన్‌బాబు-మణి, మామయ్య, అత్తమ్మలు సోమా భానుకృష్ణచైతన్య-కీర్తి, పెద్దమ్మ, పెదనాన్నలు యాదగిరి ప్రభాకర్‌రావు-హిమబిందు, పిన్నమ్మ, బాబాయ్‌లు అనూహ్య-మౌర్య, డాక్టర్ పూర్ణప్రజ్ఞిక, నానమ్మ, తాతయ్యలు యాదగిరి వెంగమ్మ, గురుస్వామి, కన్యాకుమారి, పెదనాన్న నందకుమార్ తదితరులు సంబరపడుతూ దివ్యాశీస్సులందజేశారు. గతంలో హస్విక్ అన్నయ్యలు యాదగిరి అద్వైత్, రుద్విక్‌లు కూడా శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఇదేతరహా కృష్ణుని వేషధారణ గావించారు. పట్టణంలో పలువురు చిన్నారులు, విద్యార్థులు కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు గావించగా అందరినీ విశేషంగా అలరించారు.

## దోమలనివారణకు చర్యలు తీసుకోవాలి ప్లీజ్..

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం, మున్సిపల్ పరిధిలో దోమల నివారణకు సత్వరచర్యలు తీసుకొని పాలకులు పుణ్యం కట్టుకోవాలని సర్వత్రా కోరుతున్నారు. వర్షాకాలపు సీజన్‌లో కూడా పిడికెడు బ్లీచింగ్‌కు కానీ, కాసింత మలాథియాన్ పిచికారీకికానీ నోచుకోలేదు. దాదాపు ఏడాదిన్నర కాలంగా ఆత్మకూరు పట్టణంలో, మున్సిపల్ పరిధిలో బ్లీచింగ్ చల్లిన దాఖలాలు కానీ, దోమలనివారణకు మలాథియాన్ పిచికారి చేసిన దాఖలాలు లేనేలేవు. కనీసం వర్షాకాలంలోనైనా బ్లీచింగ్ చల్లగలరని, దోమలనివారణకు చర్యలు తీసుకోగలరని అందరూ ఆశించారు. కానీ పాలకులు, అధికారులు ఆయోచనే చేయలేదు. అధికారులు ఏంచేయగలరు, పాలకులు నిర్ణయించాలి, తీర్మానాలు చేయాలి, నిధులు సమకూర్చాలని పలువురు వ్యాఖ్యానిస్తుంటారు. ఏదేమైనా రెవిన్యూ డివిజన్‌కేంద్రం, మున్సిపల్ కేంద్రం, నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రమైన ఆత్మకూరులో ఏడాదిగా ఈదుస్థితి అత్యంత విచారకరం కాగా మరి పాలకులు ఏవిధంగా భావిస్తుంటారో అర్థం కావడం లేదు. వర్షాకాలం కాలువల్లో బురదపేరుకుపోతుండడం, పందులు స్వైరవిహారం చేస్తుండడం, దుర్గంధభరితంగా ఉంటూ దోమలు విపరీతంగా పెచ్చుపెరిగి పోతూ జనాలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఈదోమల బెడదతోనే తరచూ పట్టణంలో జ్వరాలు తీవ్రంగా సోకుతున్నాయి. అసలు పట్టణంలో మున్సిపాలనలో బ్లీచింగ్ చల్లకపోవడం, దోమలనివారణ మందును పిచికారీ చేయించకపోవడం అంటే అందరికీ ఆశ్చర్యకరంగా, విడ్డూరంగా ఉంటోంది. బ్లీచింగ్ కొనుగోలుకు రెండు, గత ఏడాది కౌన్సిల్ సమావేశంలో తీర్మానం కూడా చేశారు.

కానీ ఇప్పటికి ఆబ్లీచింగ్ తెప్పించారోలేదో కానీ పట్టణంలో చల్లిన దాఖలాలు లేవు. అక్కడక్కడా పరిశీలిస్తే కొద్దినెలల క్రితం అక్కడక్కడా మొక్కుబడిగా బ్లీచింగ్ చల్లారని, ఒక్కరోజు దోమలనివారణ మందును పిచికారీ చేయించినట్లుగా ఉందని చెబుతుండగా అత్యధికంగా జనాలు ఆఊసే లేదంటున్నారు. మరి పాలకులకు ఎప్పటికి బుద్ధిపుడుతుందో చూడాల్సి ఉంది.

## కృష్ణాష్టమి వేడుకల్లో తెలుగుదేశం నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని యాదవవీధిలో వెలసియున్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో తెలుగుదేశం నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకృష్ణపరమాత్మ కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఉదయంనుండే ఆలయంలో స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి కళ్యాణోత్సవాన్ని పచ్చిపాలమోహన్ దంపతులు ఉభయకర్తలుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, కౌన్సిలర్ గంధళ్ళ వేణు, టీడీపీ నాయకులు తోడేటి వెంకటయ్య, తోడేటి పెంచలయ్య, అంబటి నాగేశ్వరరావు, శ్యామ్, ఒంటేరు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# ప్యాకేజీ ఇవ్వండి బాధితులను ఆదుకోండి

▶ కృష్ణపట్నం ఇండస్ట్రియల్ క్లస్టర్ పిలుపు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముసునూరు వారి పాలెంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైతులకు ఎకరాకి మూడు లక్షలు ఇవ్వాలి అంటూ గడ్డం అంకయ్య ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు ముసునూరు వారి పాలెంలోని హైస్కూల్ ఆవరణంలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని కరపత్రాలు పంచామన్నారు. యాష్ పాండు కట్ట తెగిపోయి బూడిద మయమైన పొలాలకు రైతులకి నష్టపరిహారం కింద మూడు లక్షల రూపాయలు అలాగే ప్రతి కుటుంబానికి 25వేల రూపాయల పరిహారం ఇవ్వాలని సిఐటియు ఇండస్ట్రియల్ క్లస్టర్ కార్యదర్శి గోగుల శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్



మస్తాన్ ష రైతు సంఘం మండల కార్యదర్శి బ్రహ్మదేవి మోహన్ రావు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు నెల్లూరు సుధాకర్, రైతు సంఘ నాయకులు గోల గోలరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని మాత్రమే అమలు చేయాలి




▶ ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురేంద్ర రెడ్డి, పిచ్చిబాబు

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎటువంటి కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానాన్ని మాత్రమే అమలు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నెల్లూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర విద్యాలయం నందు ఏపిటిఎఫ్ జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సురేం దర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ విధానం ఉద్యోగులకు ఆమోదయోగ్యం కాదని, ఉద్యోగి ఖాతాలో ఉన్న మొత్తం ఏమి చేస్తారనేది వివరణ లేదని, ఉద్యోగులు కేవలం ఎటువంటి కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానాన్ని మాత్రమే కోరుకుంటున్నారని, ఇటువంటి షరతులు లేని పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పిచ్చి బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం చేస్తున్న పని సర్దిబాటులో లోపా ఊహిష్టంగా ఉందని గ్రీవెన్స్ అన్ని పరిష్కరించిన తర్వాత పని సర్దుబాటు చేయాలని మున్సిపల్ పరిధిలోని ఉపాధ్యాయులందరినీ ఒకే యూనిట్‌గా పరిగణించి కౌన్సిలింగ్ నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర బాధ్యులు సయ్యద్ జుల్సి కరలి మాట్లాడుతూ.. అక్టోబర్ నెలలో 6, 7, 8 తేదీల్లో విజయనగరంలో నిర్వహించే ఏపిటిఎఫ్ 80 వసంతాల వేడుకలను విద్యా వైజ్ఞానిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఐసియా చీఫ్ పాటర్న్ కే సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా అశాస్త్రీ యమైన సెక్షన్ల ఆధారంగా ఉపాధ్యాయుల సంఖ్యని నిర్ణయించడం దుర్మార్గ మని ఇది గుణాత్మక విద్యను దెబ్బతీసేదని వెంటనే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ నియమాకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈక్ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు అండ్ మురళీకృష్ణ, ఎస్.కె కరీం మొహిద్దిన్, బి తిరుపతిరెడ్డి, బాల త్రిపుర సుందరి, విజయభారతి, జిల్లా సబ్ కమిటీ సభ్యులు ఆర్ రామసుబ్బారెడ్డి, చల్లా శివకుమార్, కే.పెంచలయ్య, జీవి మరణి కృష్ణ, అబ్బురి శ్రీనివాసులు, కే.వెంకయ్య, సుబ్బారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వెంగబాబు, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని వేడుకలు

**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని పలు శ్రీకృష్ణ మందిరాల్లో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నగరంలోని కొండాయపాలెం గేట్ శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి మందిరం శ్రీకృష్ణ యోగ మందిరంలో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన సందర్భంగా ఉదయం 6 గంటలకు మూలవిరాట్ క్షీరాభిషేకం ఏడు గంటలకు ఉత్సవ మూర్తికి భక్తులచే క్షీరాభిషేకం నిర్వహించారు తొమ్మిది గంటలకు శ్రీకృష్ణునికి పుష్పాభిషేక కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఇన్చార్జి డాక్టర్ సర్వేపల్లి అజయ్ కుమార్ మణిరత్నం రాజు చరిత్ర కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్ శ్రీ మురళీకృష్ణ దేవస్థానంలో

నెల్లూరు నగరంలోని రాజేంద్రనగర్ శ్రీ మురళీకృష్ణ దేవస్థానం నందు శ్రీకృష్ణ జయంతి వసంత నవాహిమక బ్రహ్మోత్సవాల వేడుకలను సోమవారం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



శ్రీకృష్ణాష్టమి సందర్భంగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు తీర్థప్రసాద్ అందజేశారు మంగళవారం అఖండ దీపారాధన నిర్వహిస్తున్న నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ చారి, మోహనా చారి, మురళీకృష్ణ, కిన్నెర సాయికుమార్, అద్దంకి చంద్రశేఖర్, దేవస్థాన కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# నెల్లూరులో దారుణ హత్య

- పాత నేరస్తుడ్ని కత్తులతో నరికిన గుర్తుతెలిన వ్యక్తులు
- రామలింగాపురం రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఘటన

**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో పాత నేరస్థున్ని గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో విచక్షరహితంగా పొడిచి పరారయ్యారు. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి స్థానిక రామలింగాపురం రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. బీబీనగర్ జనశక్తి నగర్‌కు చెందిన రవి అలియాస్ కత్తి రవి (35) పై అనేక కేసులు ఉన్నాయి. అయితే అర్ధరాత్రి రామలింగాపురం రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో రవిని పొడిచి పరారయ్యారు. సమాచారం అందుకున్న బాలాజీ నగర్ సీఐ సాంబశివరావు తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. వివరాలు సేకరించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సాంబశివరావు తెలిపారు.





మృతుని ఫైల్ ఫోటో

సూర్య
www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను



తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, రాపూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811

# మైనింగ్ కార్యాలయంలో ఏసీబీ దాడులు



**నెల్లూరు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. డీఎస్పీ శిరీష నేతృత్వంలో మైనింగ్ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించి కీలక ఫైల్స్ స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరు జిల్లాలో ఇసుక, క్వార్జి తవ్వకాలకు సంబంధించి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏసీబీల తనిఖీలు చర్చాంశనీయమయ్యాయి.

# మదర్ థెరిస్సాకు ఘన నివాళి

- పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జన్మదిన సందర్భంగా ఘనంగా మదర్ తెరిసా విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సంద్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం హనోక్ మాట్లాడుతూ అసోసియేషన్ సేవలు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జిల్లాలోని అన్ని మండలాల్లో కూడా విస్తరించే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. సోమవారం స్థానిక లోన్ స్టార్ చర్చిలో అన్ని మండలాల్లో కన్వీనర్లను ఏర్పాటు చేశారు. ఎన్నికైన వారు నేటి నుండి పాస్టర్స్ సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యూఏ నేషనల్ కన్వీనర్ జయప్రకాష్, రాష్ట్ర అధ్యక్షుడు ఐఎస్ బెన్ హర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ యేసురత్నం, మీడియా కార్యదర్శి సదాశివ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కెఎస్ రాజు, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధి కారి కిషోర్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాషువా, సహాయ కార్య దర్శులు శ్యామ్ ప్రసాద్, సుధీర్ బాబు, పీటర్ ఆత్మా మీనన్, కార్యవర్గ సభ్యులు ఎనోష్, సునీల్ మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.